# డెవలప్మెంటల్ డిజబిలిటీస్ DD మాఫీ డివిజన్: సర్వీస్ సారాంశం

2024

NEBRASKA
Good Life. Great Mission.

# పర్సనల్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సిస్టమ్ (PERS)

*క్రింద పేర్కొన్న సర్వీస్ నిర్వచనం మరియు పరిమితులలో అన్నీ వివరాలు మరియు ఆవశ్యకతలు చేర్చబడవు. సర్వీస్ ప్రమాణాలు, పరిమితులు, ప్రొవైడర్ రకాలు మరియు అర్హతలు మరియు రీయింబర్స్మెంట్ సమాచారం కోసం తగిన మెడిక్ఎయిడ్ HCBS DD మాఫీని చూడండి.*

## మాఫీ లభ్యత

కాంప్రెహెన్సివ్ డెవెలప్మెంటల్ డిజబిలిటీస్ (CDD) మాఫీ
డెవెలప్మెంటల్ డిజబిలిటీస్ అడల్ట్ డే (DDAD) మాఫీ
ఫ్యామిలీ సపోర్ట్ మాఫీ (FSW)

## సర్వీస్ నిర్వచనం

PERS అనేది అత్యవసర పరిస్థితిలో సహాయం కోసం కాల్ చేయడానికి పాల్గొనే వ్యక్తి ఉపయోగించే ఒక ఎలక్ట్రానిక్ పరికరం. PERS బటన్ నొక్కినప్పుడు, ఆ పరికరం ఒక నియమించబడిన వ్యక్తిని లేదా కాల్ సెంటరును సంప్రదిస్తుంది.

## ప్రధాన నియమాలు

A. పాల్గొనేవారు తమ అవసరాల ఆధారంగా ప్రతి సర్వీసును ఎంచుకోవాలి.

1. సర్వీసులు స్వతంత్రతను మరియు కమ్యూనిటీలో కలిసిపోవడాన్ని మెరుగుపరచాలి; మరియు
2. ఎంచుకున్న మాఫీ సర్వీసులు మరియు వాటిని అందించే వారి గురించి పాల్గొనేవారి వ్యక్తిగత సపోర్ట్ ప్లాన్ (ISP)లో డాక్యుమెంట్ చేయాలి.

B. పర్సనల్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సిస్టమ్లో ఇవి ఉంటాయి:

1. పరికరాన్ని ఎలా ఉపయోగించాలో పాల్గొనేవారికి సూచనలు అందించడం;
2. కాల్ సెంటర్ రోజుకి 24 గంటలు, వారానికి 7 రోజులు స్పందించేలా చూడటం;
3. అవసరం వచ్చినప్పుడు 24 గంటల నోటిఫికేషన్ లోపల PERS పరికరాన్ని మార్చడం;
4. సంవత్సరానికి రెండుసార్లు కాంటాక్టుల జాబితాను నవీకరించడం;
5. PERS పరికరాన్ని నెలకి ఒకసారి పరీక్షించడం; మరియు
6. నిరంతర మద్దతును అందించడం.

C. PERS హాబిలిటేటివ్ సర్వీస్ కాదు.

D. PERSకు ఈ క్రింది పరిమితులు ఉంటాయి:

1. PERS 6 నెలల్లో స్వతంత్ర ప్రదేశానికి మారడంలో ఎలా సహాయం చేస్తుందో తెలియజేసే ట్రాన్సిషన్ ప్లాన్ పాల్గొనేవారికి ఉంటే తప్ప, ప్రొవైడర్ స్వంత లేదా లీజుకు తీసుకున్న, నడిపిస్తున్న, లేదా నియంత్రిస్తున్న ప్రదేశంలో నివసిస్తున్న పాల్గొనేవారి కోసం PERSను ఉపయోగించకూడదు. ట్రాన్సిషన్ ప్రణాళిక లేనప్పుడు, రెసిడెన్షియల్ హాబిలిటేషన్ లేదా థెరాప్యుటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్ అందుకునే పాల్గొనేవారి కోసం PERS అనుమతించబడదు.
2. PERS మెడిక్ఎయిడ్ ద్వారా అందించే ఇతర సమాన సర్వీసులతో ఓవర్ల్యాప్, భర్తీ, లేదా డూప్లికేట్ కాకూడదు.

## ప్రొవైడర్ ఆవశ్యకతలు

*క్రింద పేర్కొన్న సమాచారంలో ప్రొవైడర్ల ఆవశ్యకతలు అన్నీ చేర్చబడలేదు. ఈ నిర్దిష్ట DD సర్వీస్ల ప్రొవైడర్ల గురించి సాధారణ సమాచారం కోసం ఉద్దేశించబడింది.*

A. మాఫీ సర్వీసుల ప్రొవైడర్‌లు అందరూ:

1. మెడిక్‌ఎయిడ్ ప్రొవైడర్ అయ్యి ఉండాలి;
2. నెబ్రాస్కా అడ్మినిస్ట్రేటివ్ కోడ్ మరియు నెబ్రాస్కా స్టేట్ చట్టాలకు వర్తించే అన్నీ శీర్షికలకు అనుగుణంగా ఉండాలి;
3. మెడిక్‌ఎయిడ్ విభాగం మరియు దీర్ఘ-కాల సంరక్షణ సర్వీస్ ప్రొవైడర్ ఒప్పందంలో వివరించిన ప్రమాణాలను పాటించాలి;
4. అభ్యర్థించినప్పుడు DHHS శిక్షణలను పూర్తి చేయాలి; మరియు
5. యూనివర్సల్ జాగ్రత్తలను తీసుకోవాలి.

B. PERSను వెండర్ అందించవచ్చు.

1. వెండర్ అంటే మెడిక్‌ఎయిడ్ ప్రొవైడర్‌గా నమోదు చేసుకున్న ఒక కంపెనీ లేదా ఏజెన్సీ, కానీ DD ప్రొవైడర్‌గా సర్టిఫై చేయబడనిది.

C. PERS స్వీయ-నిర్దేశం కాదు.

D. పాల్గొనేవారి బంధువు, కానీ సంరక్షకుడు లేదా ఇతర చట్టబద్ధంగా బాధ్యత ఉన్న వ్యక్తి కాకుండా ఇతర ఆవశ్యకతలను అన్నిటినీ అందుకునే వారు PERSను అందించవచ్చు. ఈ సర్వీస్ కేవలం వెండర్ల ద్వారా మాత్రమే అందించబడుతుంది కాబట్టి, బంధువు తప్పనిసరిగా వెండర్ వద్ద ఉద్యోగి అయ్యి ఉండాలి.

## రేట్లు

A. PERSను పాల్గొనేవారి వార్షిక స్వతంత్ర బడ్జెట్ మొత్తం నుండి కొనుగోలు చేయాలి.

B. PERS ఒక-సారి సంస్థాపన రుసుము మరియు నెలవారీ అద్దె రుసుముగా రీయింబర్స్ చేయబడుతుంది.

C. వెండర్ సాధారణ ప్రజల నుండి వసూలు చేసే దానికంటే ఎక్కువ ఛార్జ్ చేయకూడదు. విద్యార్థులు లేదా సీనియర్ సిటిజన్ వంటి నిర్దిష్ట వ్యక్తుల సమూహానికి రాయితీని అందించే వెండర్, ఆ సమూహంలోని పాల్గొనేవారికి అదే రాయితీని అందించాలి.

D. PERS కోసం రేటులో రవాణా ఖర్చు చేర్చబడదు.